రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com





బుధవారం | 6-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 664 పేజీలు: 2 వెల: రూ.2



# సింగరాయకొండలో ఎర్రబంగారం మాయం

- అధికార పార్టీ అండతో యదేచ్ఛగా మట్టి దోపిడీ
- గ్రామాలు పంచుకొని మరి ప్రభుత్వ భూముల్లోనూ దేవాదాయ భూముల్లోనూ మట్టి తరలింపు
- ఈ ప్రాంతంలో ఇంటి వృత్తిగా మార్చుకున్న మట్టి అమ్మకాలు
- లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి పొంచి ఉన్న ముప్పు
- ఆలయం చుట్టూ తవ్వకాలు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ మైనింగ్ అధికారులు

3లో

కొండలు చెరువులవుతున్నాయి చెరువులు అగాధాలుగా మారుతున్నాయి అనుమతులు లేకుండా ఇష్ట రీతిన ప్రతినిత్యం అధికారులు నాయకుల సమక్షంలోనే ఎర్ర బంగారం గా పిలుచుకునే ఎర్ర మట్టిని కోట్ల రూపాయలు విలువచేసే ఈ సంపదను యదేచ్ఛగా తరలిస్తున్నారు సుమారు 15 సంవత్సరాల క్రితం ఎంతో ఆహ్లాదంగా ప్రకృతి శోభాయ మానంగా ఈ ప్రాంతపు దక్షిణ సింహాచలం గా పేరుగాంచిన లక్ష్మీనరసింహస్వామి భూముల్లో ఎర్రమట్టి దొంగలు చొరబడి ప్రభుత్వాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీ వర్గాలు యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు ఈ ప్రాంతంలోని గ్రావెల్ మాఫియా వలన ఆలయ రూపురేఖలు కూడా కోల్పోయే ప్రమాద స్థితిలో ఉందని ఆలయ చుట్టూ భారీ యంత్రాలతో అక్రమంగా పగలు రాత్రి తేడా లేకుండా ఇష్టాను రీతిగా మట్టి దొంగలు దోచేయడంతో కొండలు కాస్త లోయలుగా మారాయి ఇదిలా ఉంటే ప్రభుత్వ భూముల్లో సైతం యదేచ్ఛగా తవ్వుతూ చెరువులు కూడా ఆక్రమించి మట్టిని తరలించేస్తున్నారు అనుమతులు లేకుండా యదేచ్ఛగా తరలిస్తున్న ఈ మట్టి విషయమై అధికారులను వివరణ కోరితే మాత్రం మాకేమి సంబంధం లేదంటూ పొంతన లేని సమాధానాలు తెలుపుతున్నారు తవ్వే కొద్ది కోట్ల రూపాయల మట్టి అమ్మకాలు జరుగుతుండడంతో భారీ దోపిడీకి తెర తీశారు ఈ మధ్యనే ఈ ప్రభుత్వంలో నేతల అండదండలతో సింగరాయకొండ మండలంలోని గ్రామాలను పంచుకొని మరి నేతలు దోపిడీ చేస్తున్నారు ప్రతిరోజు రాత్రిపూట వందల ట్రాక్టర్ల మట్టి పక్క జిల్లాలకు తరలి వెళ్తుంది ఈ విషయం రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖ వారికి కూడా తెలిసిన నామమాత్రపు చర్యలు తీసుకోకపోవడం పై సర్వదా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎర్ర బంగారం దోపిడీపై జాతీయ వార్త ప్రత్యేక కథనం. సింగరాయకొండ, మే 5 (జాతీయ వార్త)



ప్రకాశం

## క్రైం వార్తలు



### పేకాట ఆడుతున్న తొమ్మిది మంది అరెస్టు

**టంగుటూరు, మే5 (జాతీయ వార్త):**సూరారెడ్డి పాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకున్నామని టంగుటూరు యస్.ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు సూరారెడ్డి పాలెం గ్రామ పరిధిలోని భారత్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న హోటల్ వద్ద పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 3,640 నగదు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు.

### కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

**లింగసముద్రం, మే5 (జాతీయ వార్త):** లింగసముద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఇండ్ల వెంగళరావు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాలనీవాసులు అందించిన సమాచారం ప్రకారం వెంగళరావు గత మూడు రోజుల నుండి మద్యం తాగుతూ ఆయన భార్యతో గొడవ పడుతున్నాడు. మంగళవారం కూడా వెంగళరావు మద్యం తాగి రాగా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో ఆవేశంతో వెంగళరావు ఉరి వేసుకుని మృతి చెందాడు. పోలీసులకు కుటుంబీకులు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియాసుపత్రికి తరలించారు.

### మంజూరైన గృహాలు త్వరగా నిర్మించుకోవాలి

**లింగసముద్రం, మే5 (జాతీయ వార్త):**పీఎఏవై కింద మంజూరైన గృహాలను ఈ ఏడాది సెప్టెంబర్ లోగా నిర్మించుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి పెరుగు శ్రీనివాస్ ప్రసాద్ లబ్ధిదారులకు చెప్పారు. మంగళవారం



ఆయన కందుకూరు గృహ నిర్మాణ శాఖ ఈఈ మాధవరావు, డీఈ నారాయణరెడ్డిలతో కలిసి మండలంలోని పెద్దపవనిలో గల లేఔట్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బేస్మెంట్ లెవెల్ లింటిల్ లెవెల్ రూఫ్ లెవెల్ దశలలో ఉన్న గృహాలను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ నెలలోగా గృహాలు నిర్మించకపోతే నిధులు రద్దు అవుతాయని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో వివి పాలెం ఏఈ నాగరాజు మండల ఇన్చార్జి ఏఈ జడ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ నిర్మల టిడిపి నాయకులు షేక్ రఫీ షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

### సుందరయ్య నగర్
## సమస్యలు పరిష్కరించాలి



**కందుకూరు, మే 5 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో ఎన్ కోటేశ్వరరావు అధ్యక్షతన సిపిఎం కందుకూరుపట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుందరయ్య నగర్ లో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడం జరిగింది. సుందరయ్య నగర్ కనీస అభివృద్ధికి నోచుకోలేదని సమావేశం అభిప్రాయ పడింది. ముఖ్యంగా రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలు లేవని, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళతామని సీపీఎం నాయకులు తెలిపారు. కందుకూరు పట్టణంలోని ప్రజలందరికీ తాగునీటిని సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సుందరయ్య నగర్‌కు ఆనుకుని ఉన్నా ఈ కాలనీకి మాత్రం నీరందడం లేదన్నారు. రోడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అధికారులు వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ సుందరయ్య నగర్ సమస్యల పరిష్కారానికి పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఎం వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్, ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎస్.కె మల్లిక, ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే..
# నాణ్యమైన బోధన

**✻ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహా విద్య ✻ కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట ✻ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం ✻ నగదు ప్రోత్సాహకం అందజేత ✻ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు, మే 5 (జాతీయ వార్త):** ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో, కందుకూరు డివిజన్ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. తాటితోటి సాయిలక్ష్మి జస్వంతి (590), వీరేపల్లి మోడల్ స్కూల్ – ఉలవపాడు మండలం కటారి శ్రీకన్య (587), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరేడు – ఉలవపాడు మండలం జి. హేమశ్రీ (587), జి మేకపాడు మోడల్ స్కూల్ – కందుకూరు మండలం కే. శివప్రసాద్ (585), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమ్మి – కొండాపురం మండలం మేడసాని మోక్ష సాయిశ్రీ (585), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మారెడ్డిపల్లి – వరికుంటపాడు మండలంబాలం వెంకటసాయి హరిత ఆర్తి (584), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – లింగసముద్రం మంచి మార్కులు సాధించారు. వీరికి కందుకూరు ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఈ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కారణంగా, ఈఏడాది అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు గర్వించదగ్గ స్థాయిలో ఫలితాలను సాధించారని అన్నారు. లోకేష్ ప్రత్యేక దృష్టితో పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించడం కూడా ఒక కారణమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలు, బ్యాగులు ఇవ్వడం, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు.సింగపూర్ లో విద్యావిధానం పరిశీలనకు పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం పంపించడం, అసెంబ్లీలో విధివిధానాలపై అవగాహన పెంచేందుకు విద్యార్థులతో మాకు అసెంబ్లీ నిర్వహించడం లాంటి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని నాగేశ్వరరావు చెప్పారు. పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చి, టాప్ ఫలితాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఇంకా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను లోకేష్ తీర్చిదిద్దుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ నరసింహారావు, ఎంపీడీవో రత్నజ్యోతి, కందుకూరు ఎంఈఓలు శర్మ, సుబ్బారెడ్డి, డివిజన్ పరిధిలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాజముద్రతోనే కొత్తపుస్తకాలు ఇస్తున్నాం

**✻ గతప్రభుత్వ తప్పిదాలు సరిచేస్తున్నాం ✻ రైతుల మేలు కోరే నేత చంద్రబాబు ✻ ఎమ్మెల్యే నాగేశ్వరరావు ✻ కొండ సముద్రంలో 458మందికి పాస్ పుస్తకాలు పంపిణీ**



**వలేటివారిపాలెం, మే 5 (జాతీయ వార్త):** కొండ సముద్రం గ్రామంలో మంగళవారం 458 మందికి పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తప్పులు తడకగా రీ సర్వే చేయడంతో పాటు జగన్ బొమ్మతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం ఆ తప్పులను సరిచేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. జగన్మోహనరెడ్డి అనుభవ రాహిత్యం వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబు సీఎం అయిన తర్వాత రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు రైతుల మేలుకోరే నేత అని తెలిపారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో శంకర్రావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు, పార్టీ నేతలు ఘట్టమనేని మాధవరావు, ఆదిశేషయ్య, చిరంజీవి, రాము, ఉన్నం సురేష్, తానికొండ రమణయ్య, కోటపాటి మాల్యాద్రి, మన్నం శ్రీను, నాగేశ్వరరావు, నవులూరి రాజారమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



* అధికార పార్టీ అండతో యదేచ్ఛగా మట్టి దోపిడీ * గ్రామాలు పంచుకొని మరి ప్రభుత్వ భూముల్లోనూ దేవాదాయ భూముల్లోనూ మట్టి తరలింపు * ఈ ప్రాంతంలో ఇంటి వృత్తిగా మార్చుకున్న మట్టి అమ్మకాలు * లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి పొంచి ఉన్న ముప్పు * ఆలయం చుట్టూ తవ్వకాలు * చోద్యం చూస్తున్న రెవెన్యూ మైనింగ్ అధికారులు

# సింగరాయకొండలో..

# ఎర్రబంగారం మాయం



సింగరాయకొండ, మే 5 (జాతీయ వార్త): సింగరాయకొండ మండలంలో ఉన్నటువంటి 10 గ్రామ లలో ప్రత్యేకంగా పాత సింగరాయకొండ కనుమల్ల శానంపూడి మూలగుంటపాడు గ్రామాల్లో ప్రత్యేక ఆస్తిగా ఎర్ర మట్టి లభ్యమవుతుంది దీంతో ఈ ప్రాంత వాసులు ఇదే వ్యాపార అదునుగా మార్చుకొని ఇష్టారాజ్యంగా అక్రమ తవ్వకాలు చేస్తూ కోట్ల రూపాయలు దోచేస్తున్నారు ప్రధానంగా దేవాదాయ భూములలో నరసింహ స్వామి ఆలయ భూముల్లో ఎర్రమట్టిని వందల ఎకరాల్లో  దోచేశారు ప్రభుత్వ భూములు చెరువుల్లో సైతం దోపిడీ చేసి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు ఇంత జరుగుతున్న మట్టి దోపిడీపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండటం చర్చనీయాంశంగా మారింది ఇది ఇలా ఉంటే కొద్ది రోజుల క్రితం మైనింగ్ అధికారులు శానంపూడి దేవాదాయ భూముల్లోనూ ప్రభుత్వ భూములను ఎర్రమట్టిని దోచేస్తున్నారని సమాచారం తెలుసుకొని చర్యలు చేపడతామని వెళితే మట్టి దొంగలు తిరగబడి మైనింగ్ అధికారులకు చుక్కలు చూపించిన సంఘటన ఎదురైంది వెంటనే పోలీసులు ఆశ్రయించగా పోలీసులు సైతం మట్టి తోలుకుంటే తప్పేంటంటూ ఎదురు ప్రశ్నలు వేశారని అప్పట్లో చర్చనీయాంశంగా మారింది మట్టి తోలుకుంటూ ప్రభుత్వం ఈ మధ్యనే ఏర్పాటుచేసిన చలానాలు కడుతున్నామని ఎంతైనా తోలుకుంటామని మట్టి దొంగలు తెలుపుతున్నారు కానీ అసలు తవ్వటానికి అనుమతులే లేకపోవడం గమనార్హం చివరకు మట్టి తోలుతున్న జెసిపి యంత్రాలను తీసుకురాకపోగా పోలీస్ స్టేషన్కు నామమాత్రంగా రెండు ట్రాక్టర్లు తీసుకువచ్చి కేసులు కట్టారు ఇదేవిధంగా సంవత్సరానికో రెండు సంవత్సరాలకు తూతూ మంత్రం కేసులు పెడుతున్నారు కానీ అక్రమ మట్టి దొంగలపై పటిష్ట చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు కూడా పూర్తిస్థాయి విఫలమయ్యారని గ్రామస్తులు తెలుపుతున్నారు అధికారం మాది... ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి.. అక్రమంగా మట్టి తరలించడమే కాకుండా అడ్డుకట్ట వేయాలనుకునే కొంతమంది అధికారులను అధికార పార్టీ అండతో బెదిరింపులు సాగుతున్నాయని ఉద్యోగాలు ఉండాలంటే బదిలీలు లేకుండా సాగించాలంటే చర్యలు ఉండకూడదని బెదిరింపులు దిగుతున్నట్లు అధికారులే బహిర్గతంగా తెలుపుతున్నారు ఆలయానికి పొంచి ఉన్న పెనుముప్పు?.. ఎంతో ప్రఖ్యాతిగాంచిన వరహా లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఒకప్పుడు కొండ ఆకారంగా ఉండి నేడు ఈ గ్రావేల్ మాఫియా పుణ్యమా అంటూ స్తంభం ఆకారాన్ని పోలిన విధంగా తయారవుతూ ఉంది యోగానంద లక్ష్మీనరసింహస్వామి యోగ నిద్రలో నుంచి బయటకు రావాలని గ్రావెల్ మాఫీయపై చర్యలు తీసుకుంటే తప్ప అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని దీంతో చుట్టూ ఉన్న స్వామివారి భూముల్లో కొండలను లోయలుగా చేశారని నేడు గుడి చుట్టూ కూడా తవ్వకాలు సాగిస్తున్నడంతో ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయాని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గ్రామస్తులు తెలుపుతారు దేశ విదేశాల నుండి కూడా ఈ స్వామిని ముక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు మేము చిన్నప్పుడు ఇలా ఉండేది కాదంటూ కొండలను గుర్తు చేసుకుంటున్నారు కానీ నేడు అంతా లోయలుగా ఉండటం చూసి ఎవరికి మొరపెట్టుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. చోద్యం చూస్తున్న అధికారులు.. రాత్రింబవళ్లు తేడా లేకుండా మైనింగ్ మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారుల తీరు మాత్రం అంతంత మాత్రంగానే సాగుతుంది ప్రతిరోజు ఈ ప్రాంతంలోని శానంపూడి పాత సింగరాయకొండ సోమరాజు పల్లి ప్రాంతాల నుండి భారీ వాహనాలతో మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదు కనీసం జిల్లా ఉన్నతాధికారులైన సింగరాయకొండ మట్టి మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సింగరాయకొండ ప్రజలు కోరుకుంటున్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar ,  printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar,  E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546